విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
మంగళవారం 16 సెప్టెంబరు 2025 8 పేజీలు

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో కార్మికునికి వాహన మిత్ర అమలుచేయాలి

- పి.మురళి, కే.రాధాకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వాహన మిత్ర అమౌంట్ 15వేలు సరిపోదు, కనీసం 30 వేల రూపాయలు ఇవ్వాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్డి రవి ఆధ్వర్యంలో ఆటో కార్మికులు తిరుపతి కలెక్టర్ కార్యాలయం భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి హాజరై మాట్లాడుతూ... ఆటో కార్మికులు అనేక సమస్యలతో సతమతమ వుతున్నారని

2 లో

మహిళా సాధికారతకు..

శక్తివంతమైన పునాది

ఘనంగా ముగిసిన మహిళా సాధికారతపై జాతీయ సదస్సు

తిరుపతి జిల్లా, తిరుచానూరు రాహుల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న "మహిళా సాధికారత సదస్సుపై పార్లమెంటు, శాసనసభ కమిటీల జాతీయ సదస్సు రెండవ చివరి రోజులో భాగంగా సదస్సుకు చేరుకున్న వివిధ రాష్ట్రాలకు చెందిన డెలిగేట్లు మహిళా సాధికారత సదస్సుకు హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌కి స్వాగతం పలికిన పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి. పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి.అయ్యన్న పాత్రుడు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ ఎమ్.జకియా కానం, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర మహిళా సంక్షేమ కమిటీ చైర్పర్సన్ గౌరు చరితారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఘనంగా స్వాగతం పలుకారు.

వార్త మెయిన్ పేజీలో

కదం తొక్కిన మామిడి రైతులు

- భారీ స్కూటర్ ర్యాలీ - కలెక్టరేట్ వద్ద ధర్నా
- కిలోకు 12 రూపాయలు ఇవ్వకుంటే త్వరలో రోడ్లు దిగ్బంధం
- మామిడి సంక్షేమ సంఘ నేతల స్పష్టీకరణ

విశాలాంధ్ర - చిత్తూరు: తోతాపుర్ మామిడికి ముఖ్యమంత్రి ప్రకటించిన మేరకు కిలోకు రూ 12 చెల్లించడంలో గుజ్జు యజమానులు, జిల్లా అధికారులు నిర్లక్ష్య ధోరణికి నిరసనగా సోమవారం చిత్తూరులో మామిడి రైతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన

2 లో

డ్వాక్రా సంఘాల..

నిధులు పక్కదారి..?!

- మండల సమాఖ్యలో అక్రమాలు
- పిఓపి నిధులు గోల్ మాల్
- రుణాలు పొందని సభ్యులకు అప్పుల మోత
- బెదిరింపులు వచ్చాయన్న ఎపియం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: డ్వాక్రా సంఘాల నిధులు పక్కదారి పడుతున్నాయి. మండల సమాఖ్యలో అక్రమాలు,పిఓపి నిధుల మంజూరు లో గోల్ మాల్.సభ్యుల పేర్లతో వడ్డీలేని రుణాలు ప్రయివేటు వ్యక్తులు నొక్కేసిన వైనం. మొండి బకాయిలు రికవరీకి వెళ్లిన

2 లో

శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట

- మహిళలు బాలికల రక్షణే ధ్యేయంగా పనిచేస్తా

డ్రగ్స్, గంజాయి నియంత్రణకు చర్యలు : చిత్తూరు జిల్లా నూతన ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపెట్టవేస్తానని చిత్తూరు జిల్లా నూతన ఎస్పి తుషార్ డూ డీ తెలిపారు. సోమవారం చిత్తూరు ఎస్పీగా ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ

2 లో

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల నూతన క్రిమినల్ చట్టాల వల్ల ప్రధానంగా నష్టపోతున్నది ఆటో కార్మికులేనని అలాంటి కార్మికులకు లాభదాయకమైన, ఉపయోగకరమైన పథకాలను తీసుకురావాల్సింది పోయి వాహన మిత్ర కింద ఆటో కార్మికులకు 15 వేల రూపాయలు అందజేస్తామని అనంతపురంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో కార్మికునికి వాహన మిత్ర పథకం అమలు పరచాలని అలాగే 15 వేలు ఏ మాత్రం సరిపోదని 30 వేల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పెరుగుతున్న ధరలను ఆటో కార్మికుల స్థితిగతులను పరిగణలోకి తీసుకొని అమౌంట్ పెంచి ఈ వాహన మిత్ర అమలు కోసం షరతులు పూర్తిగా ఎత్తివేయాలని ప్రభుత్వం ప్రకటిస్తున్నట్టు 2 లక్షల 90వేల మంది ఆటో కార్మికులకు కాకుండా యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం 13 లక్షల మంది ఆటో కార్మికులకు వాహన మిత్ర అమలుపరిచేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని, సంక్షేమ చట్టం ఆటో కార్మికులకు అమలుపరచాలని అదేవిధంగా ఈ చలానాలు రద్దు చేయాలని, నూతన క్రిమినల్ చట్టాల వల్ల విపరీతమైన పెనాల్టీలు శిక్షలు పూర్తిగా రద్దు చేయాలని అందుకోసం అన్ని కార్మిక సంఘాలు కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకోవాలని అందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుంది అని ఆయన తెలియజేశారు. అలాగే ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఆటో కార్మికులు అందరూ ఐక్యంగా పోరాడాలని సమస్యల పరిష్కారం కోసం మిలిటెంట్ పోరాటాలకు సిద్ధపడాలని వాహన మిత్ర పథకం లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో కార్మికుడికి వర్తింప చేయాలని ఈ చలానాలు రద్దు చేయాలని వాహన మిత్ర పథకం కింద ఇస్తున్న 15వేలు ఏమాత్రం సరిపోవని 30వేల రూపాయలు చెల్లించాలని ఒకవైపు పోలీసుల వేధింపులు మరోవైపు మునిసిపల్ అధికారుల వేధింపులతో అనేక ఇబ్బందులు ఆటో కార్మికులు పడుతున్నారని ఇవి చాలా ఉన్నట్టు ప్రైవేట్ ఫైనాన్సుల ఆగడాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని ఈఎంఐలు చెల్లించలేని పరిస్థితిలో ఆటో కార్మికులు ఉన్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వాహన మిత్ర అమౌంట్ పెంచాలని షరతులు లేకుండా సంక్షేమ చట్టం అమలు పరచడం ద్వారా ఆటో కార్మికులకు అండగా ఉండే విధమైనటు వంటి చర్యలు చేపట్టాలని ఆటో కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని వైద్య సదుపాయాలు ఉండే విధంగా వాహనాల కొనుగోలుకు ఎలాంటి గ్యారెంటీ లేని రుణాలు బ్యాంకుల ద్వారా ఇప్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. శివ, జిల్లా అధ్యక్షులు పురుషోత్తమ రెడ్డి, ఆటో యూనియన్ తిరుపతి నగర అధ్యక్ష కార్యదర్శులు సురేష్, వెంకటేష్, ఏఐటియుసి నగర అధ్యక్షులు కేపై రాజా, నగర ప్రధాన కార్యదర్శి ఎన్ది రవి, నగర నాయకులు శ్రీనివాసులు, ప్రమీల, ఏపీ బాల తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి) బాపట్ల జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా చిత్తూరు జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. చిత్తూరు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా కావడంతో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మహిళలు బాలికల రక్షణే ధ్యేయంగా మొదటి కర్తవ్యంగా పని చేస్తానని, జిల్లా అంతటా గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించ దానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా పోలీసుల యందు వృత్తి నైపుణ్యత పెంచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని, ప్రజల పట్ల పోలీసులపై నమ్మకాన్ని పెంచుతూ ప్రజలకు దగ్గర అయ్యేలా చేస్తామని, కమ్యూనిటీ పోలీసింగ్ ను బలపరుస్తామని ఈ సందర్భముగా ఎస్పీ తెలిపారు.

రోడ్డుఅభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర -చిత్తూరు : సంవత్సరాల తరబడి నిర్లక్ష్యానికి గురైన చిత్తూరు నగరపాలక పరిధిలోని సాంబయ్య కండ్రిగ – కట్టమంచి బైపాస్ రోడ్డుకు కూటమి ప్రభుత్వంలో మోక్షం కలిగింది. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద రావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఇతర ప్రజాప్రతినిధులు రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులకు సోమవారం భూమి పూజ చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే లు పూజలు నిర్వహించి ఇటాలీతో రోడ్డు పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు మాట్లాడుతూ రూ.3.66కోట్లతో 2.2 కిలోమీటర్ల మేర రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరిగా యన్నారు. ఒకటిన్నర నెలలో రోడ్డు పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చెప్పినట్లు చెప్పారు.

నిధులు పక్కదారి

(మొదటి పేజీ తరువాయి) వెలుగు అధికారులకు బెదిరింపు కాల్స్ వచ్చాయని జోరుగా ప్రచారం సాగుతోంది.

అసలేం జరిగిందంటే: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి తక్కువ వడ్డీలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తోంది. ఈక్రమంలో వెదురుకుప్పం మండలంలో మొత్తం 1138 డ్వాక్రా సంఘాలు,43 గ్రామ సమాఖ్యలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మండల సమాఖ్య నుంచి గ్రామసమాఖ్యల కు అప్పులుగా ఇచ్చిన నిధులు 80,64,951రూపాయలు బకాయిలు గా మిగిలిపోయాయి. ఏళ్లతరబడి బకాయిలు వున్నాయని చెబుతున్నాయి.

పిపిపి ఉన్నతి నిధులు గోల్ మాల్: ఎస్టీ ఎస్సి మహిళల ఆర్థిక స్వావలంబన సాధించడం కోసం పిపిపి ఉన్నతి ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు పథకం ప్రవేశ పెట్టింది. తద్వారా 2014 నుంచి ఇప్పటి వరకు 232 సభ్యులకు 81,33,517 రూపాయిలు అందజేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ రుణాలు 50వేలకు మించి లోన్ పొందిన సభ్యూరాలు 36 నెలల కాలపరిమితి తో పూర్తి చెల్లింపులు చెయ్యాలి. 50 వేల రూపాయిలు లోపు రుణం పొందిన సభ్యురాలు 24 నెలలు లోపు చెల్లించాల్సి ఉంటుంది. అయితే చిత్తూరు జిల్లా లో పిపిపి రికవరీ జాబితా లో చివరి దశలో వెదురుకుప్పం మండలం ఉండడం కొసమెరుపు. సుమారు 11 సంవత్సరాలుగా రికవరీ చెయ్యడం లో వెలుగు అధికారులు నిర్లక్ష్యం చేసారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతానికి 52,88,669 రూపాయిలు చెల్లింపులు ఆగిపోయాయి. వడ్డీ లేని పిపిపి రుణాలు నిర్ణీత గడువులోపు రికవరీ చేసి మరికొందరు మహిళలకు రుణాలు ఇచ్చిఉంటే మరెందరోఆర్థికంగాఎదిగేఅవకాశంఉండేదనిఅభిప్రాయంవ్యక్తమవుతోంది.

జరగాల్సిందిలా: వెదురుకుప్పం మండల పరిధి లో పిపిపి ఉన్నతి ద్వారా డ్వాక్రా మహిళలకు ఇచ్చిన వడ్డీ రుణాల లో కొందరు మాయాజాలం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. వెలుగు కార్యాలయం లో అప్పులు తీసుకున్న జాబితా లో ఉన్న లబ్ధిదారులకు పిపిపి నిధులు అందలేదు. నిజానికి సభ్యులు పేర్లు పెట్టి వాళ్ళకి తెలియకుండా ప్రయివేటు వ్యక్తులు వడ్డీ లేని రుణాల సొమ్ము స్వాహా చేసినట్లు ప్రచారం సాగుతోంది. ఈ తంతు పై విచారణ చేపడితే నిజానిజాలు వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఏపియం కు బెదిరింపు కాల్స్: పిపిపి ఉన్నతి ద్వారా వడ్డీ లేని రుణాలు పొంది ఏళ్లతరబడి చెల్లించని క్రమంలో చెల్లింపులు చెయ్యాలని ఒత్తిడి చేసిన నేపథ్యంలో తమకు ఓ వ్యక్తి బెదిరింపులకు పాల్పడినట్లు ఏపియం పరశురామి రెడ్డి చెప్పారు. కార్యాలయానికి రావద్దు వెళ్ళిపోవాలని హుకుం జారీ చేసినట్లు వెల్లడించారు. అధికారం పార్టీ కి చెందిన ఓ నాయకుడు రాజీ కుదర్చినట్లు సమాచారం.

విచారణ చేపడతాం..శ్రీదేవి. ప్రాజెక్టు డైరెక్టర్.డిఆర్డీఏ: వెదురుకుప్పం మండల సమాఖ్య పరిధి లో పిపిపి నిధుల అవినీతి అక్రమాల ఆరోపణలపై విచారణ చేపడతామన్నారు. ఏపియం పై బెదిరింపులు విషయం మా సిబ్బంది ద్వారా తెలిసిందన్నారు. విచారణ చేపట్టి జిల్లా పాలనాధికారి వారి దృష్టికి తీసుకెళ్తామని వివరించారు.

కదం తొక్కిన మామిడి రైతులు

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక మార్కెట్ యార్డ్ నుంచి జిల్లా కోర్టు, గాంధీ విగ్రహం, జిల్లా పరిషత్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు 200కు పైగా మామిడి రైతులు ఈ స్కూటర్ ర్యాలీలో పాల్గొన్నారు. తమ శాంతియుత ఉద్యమానికి గాంధీ సిద్ధాంతమే తమకు సరైన మార్గం అంటూ రైతులు తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలవేసి తమ నివాళులర్పించారు. స్కూటర్ ర్యాలీలో మామిడి రైతులురూ 12అమలు చేయాలని, గుజ్జు ఫ్యాక్టరీల సిండికేట్ నశించాలని, సత్వరం రైతు ఖాతాల్లో నిధులు జమ చేయా లంటూ నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి మామిడి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు,టి. జనార్దన్, ఏ. హరిబాబు చౌదరిలు మాట్లా డుతూ ఉమ్మడిజిల్లాలో 35 వేల మంది రైతులు ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసి రెండు నెలలు దాటినా, అటు ఫ్యాక్టరీలు కానీ ఇటు ప్రభుత్వం గాని నేటికి నిధులు జమ చేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ సూచన మేరకు రూ 12 కిలోకు కచ్చితంగా అమలు చేయాలని లేనిచో ఉద్యమాలే శరణ్యమని హెచ్చరించారు. రాంపులు మూడు, నాలుగు,రూపాయలే చెల్లించారని ఫ్యాక్టరీలతో పాటు ర్యాంపు అధినేతలు ఎనిమిది రూపాయలు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. రైతాంగ ఓపికను పరీక్షిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈనెల చివరిలోగా ప్రతి మామిడి రైతుకు ఇవ్వాల్సిన మొత్తం చెల్లించాల్సిందేనని వారు పునరుద్ఘాటించారు. సంఘ గౌరవ అధ్యక్షులు ఆనంద నాయుడు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భారీ సంఖ్యలో విచ్చేసి ఉద్యమాన్ని జయప్రదం చేసిన మామిడి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు సి మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీల నుండి సత్వరం ఎనిమిది రూపాయలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, లేనిచో సంబంధిత ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెలలోగా బిల్లులు చెల్లించకుంటే అక్టోబర్ ఒకటి నుండి రహదారుల దిగ్బంధనం చేయాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ధర్నా అనంతరం మామిడి రైతులు జిల్లా సంయుక్త కలెక్టర్ విద్యా దరికి జిల్లా వ్యాప్తంగా ముఖ్యమంత్రికి వినతి పత్రంలో భాగంగా 20వేల సంతకాలు చేసిన కాపీని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మూడు ఫ్యాక్టరీలు రూ 6 చెల్లిస్తాయంటూ జెసికి వివరిస్తుం డగా ఒకసారిగా మామిడి రైతు సంఘ నేతలు ఆయనపై విరుచుకు పడ్డారు. ఆరు రూపాయలకు ఒప్పుకునేది లేదని కచ్చితంగా ఎనిమిది రూపాయలు ఫ్యాక్టరీలు చెల్లించాల్సిందనని మండిపడ్డారు. ఆయన తో వాదోపవాదానికి దిగారు. కొంతసేపు పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం జెసికి కచ్చితంగా రూ అమలు చేయాలంటూ రైతుల విన్నవించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానా యుడు, హేమ లత,లు పాల్గొని మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమం లో బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్లు భాస్కర్ నాయుడు,, మామిడి సంక్షేమ సంఘం నేతలు కే.ముని రత్నం నాయుడు, బెల్లంకొండ శ్రీనివాసులు, లవ కుమార్ రెడ్డి సంజీవరెడ్డి, సం దీప్, భారతి, చంద్ర మౌళి, బంగారు మురళి, త్యాగ రాజు రెడ్డీలతో పాటు పలువురు పెద్ద ఎత్తున మామిడి రైతులు నేతలు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో డిప్యూటీ స్పీకర్ ఆర్ఆర్ఆర్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద తుడా ఛైర్మన్, టీటీడీ బోర్డు మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ ప్రసాద్, ఏవిఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈవో దేవరాజులు, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బరాయుడు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

IN THE COURT OF CIVIL JUDGE (SENIOR DIVISION): PUTTUR

OS.NO: 30 OF 2025

P. Chandra Sekhar......**Plaintiff**

v/s

Teenu Krishna Mohan....**Defendant**

SUIT SUMMON TO DEFENDANT

Teenu. Krishna Mohan, S/o.P. Rama Mohan, D.no: 6-276, Haripuram Colony, Perur Village, Tirupati Rural, Chittoor-517502, A.p.

Please take notice that the above suit is posted to **07/10/2025** for your appearance before the Honourable court of senior civil judge, Puttur , you are hereby called upon to appear on the above said date by 10:30 A.M either in person of through an Advocate to raise objections if any, falling which the matter will be decided exparte.

Date of Hearing : 07/10/2025

P.RUPAVATHI, B.Com,M.A,LLM
P.JYOTHI KUMAR, B.Com,LLB
C.JANAKI, B.A,BL,(Hons),LLM
V.SINDHU, B.A.LLB
Advocates, Tirupati

PUBLIC NOTICE

It is hereby informed that one Sri B.Muni Prathap S/o Sri B.Munirathnam, residing Door No.1-71/b, Polakala village and post, Irala Mandal, I am issuing the following notice to the General Public that my client is going to Mortgage(Tata Capital Limited,Tirupati Branch) the below mentioned property as security by way of Regd. Settlement deed dt.16-06-2025/ doc. No.4041/2025, document for the bellow mentioned schedule property by in favour of Sri B.Muni Prathap S/o Sri B.Munirathnam executed by his wife Smt.B.Geethavani w/o B.Muni Prathap if any one has claims objections shall be informed to the below mentioned address in writing within 7 days from the date of issuance of the notice along with undersigned necessary documentary evidence, if no objections are received from public further action will be taken concluding that the property is free of all claims an objections from the public.

Schedule property: Tirupati District, Renigunta Sub-district, Tirupati urban Mandal, No.8 Mangalam Group, Mangalam village accounts, Mangalam Residential area survey No.1, Tirupati urban mandal surveyor surveyed and issued survey report site situated in survey No.8/1B in that constructed RCC Ground floor, First floor, Second floor building Door No.8-1-9A bounded on the: East:House of Ramamoorthi;West: 40 feet width road; North: House of Ramamoorthi;South: House of Krishnamma;In between measuring:East to west 48 ft. or 14.640 mts.; North to south 14.6 ft. or 4.453 mts.;Admeasuring 696 sq. ft. or 73.33 sq. yards or 19.33 of site fully and that site constructed RCC Ground floor measuring East to west 48 ft. or 14.640 mts.; North to south 14.6 ft. or 4.453 mts.; Admeasuring 696 sq. ft. and that site constructed RCC first floor East to west 48 ft. or 14.640 mts.; North to south 14.6 ft. or 4.453 mts.; Admeasuring 696 sq. ft. and that site Second floor East to west 48 ft. or 14.640 mts.; North to south 14.6 ft. or 4.453 mts.; Admeasuring 696 sq. ft. and that building affixed doors, doorframes, ventilation, Gavachas, Alhmar, up-stair, Electricity Service No.5534304004830 in assessment No.2146 all easement rights..

A.SURESH, ADVOCATE,
D.R.No.19-42-S8-620, Raja Reddy colony, STV Nagar, Tirupati, Cell No.9246997297.

కోట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No: 38/2024

O.S. No.33/2024

1. కళ్శెట్టి జయ ప్రకాష్ ...... వాది

1. సూకల కార్తిక్ ..... ప్రతివాది

నోటీసు

మీమీద పై కనపరచిన వాది తన ప్రామిసరి నోటు బాకీ రాబట్టు నిమిత్తం పైదావా కోట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దాఖలాపరచుకొని ఉన్నాడు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది 6.10.2025 వాయిదా వేసి ఉన్నారు. కావున ఆ తేదీన మీరు స్వయంగా కాని లేదా మీ ఆర్డర్ పొందిన వకీలు ద్వారా గాని తేది 6.10.2025 ఉదయం 10:30 ని॥లకు కోట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టుకు హాజరై మీతరపున ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించగలరని తెలియజేసుకొనుచున్నాము.

ఇట్లు,

అత్తికాయల మోహన్, M.A., L.L.B.,
న్యాయవాది, కోట.
Cell No.9440168093

అపోలో యూనివర్శిటీలో ఇంజనీర్ల దినోత్సవం

దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అపారమైంది: వీసీ డా. హెచ్. వినోద్ భట్

విశాలాంధ్ర - చిత్తూరు : భారతదేశ అభివృద్ధికి మూలస్థంభాలైన ఇంజినీర్ల కృషి, సేవలను గుర్తు చేసుకుంటూ జాతీయ ఇంజినీర్ల దినోత్సవంను ది అపోలో యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ క్లబ్, కోడింగ్ క్లబ్ ఆధ్వర్యంలో డా. ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో ఈ వేడుకలు జరిగాయి.కార్యక్రమానికి వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పొతరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు ముందుగా భారత రత్న సర్. ఎం. విశ్వేశ్వ రయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.వైస్ చాన్సలర్ మాట్లాడుతూ "ఇంజనీర్ల దినోత్సవం కేవలం ఇంజనీర్లకే పరిమితం కాదు, ప్రతి భారతీయుడు గర్వంగా జరుపుకునే రోజు ఇది. విశ్వేశ్వరయ్య ప్రతిభ, క్రమశిక్షణ, దూరదృష్టి, సమాజానికి చేసిన విశిష్ట సేవలు నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. స్వతంత్యం వచ్చిన తరువాత కేవలం 75 ఏళ్లలోనే భారత్ సాధించిన విశేష ప్రగతి వెనుక విశ్వేశ్వరయ్యతో పాటు టాటా, బిర్లా వంటి మహనీయుల దూరదృష్టి, కృషి ఎంతో ఉందని, వారు నిజమైన దేశ నిర్మాతలని కొనియాడారు. వరదల ముప్పు నుంచి ప్రజలను రక్షించడంలో విశ్వేశ్వరయ్య చేసిన ఇంజనీరింగ్ కృషి ఎనలేనిది. అందుకే ఈ మహనీయుడి స్ఫూర్తిని గౌరవిస్తూ భారత్‌తో పాటు శ్రీలంక, టాంజానియా దేశాలు కూడా ఈ రోజు ఇంజనీర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు ప్రొఫెసర్ కె. భాస్కర్‌రెడ్డి, డాక్టర్ రామయ్య ఇటుమల్ల, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీరామన్, డాక్టర్ హిమబిందు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎ. బి. మంజు, అన్వేషా పాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిఆర్వోకు వినతి పత్రం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని చిత్తూరు జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ కు సోమవారం చిత్తూరులో కేఎం పురం మాజీ సర్పంచ్ సోమశేఖర్ యాదవ్, నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి వెంకట కృష్ణ యాదవ్ వినతి పత్రం అందించారు ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని అధికారిని కోరారు.

ఆర్‌కెవిబి పేట అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సిడిపిఓ

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని ఆర్కే వి బి పేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం సిడిపిఓ శోభారాణి సందర్శించారు. ఈ సందర్భ ంగా సిడిపిఓ మాట్లాడుతూ ఆదివారం అంగన్వాడీ కేంద్రానికి సెలవు కావడంతో టీచరు ఆయా పోలేదు. దీంతో కోతులు అంగన్వాడి కేంద్రం పై ఉన్న ట్యాంకు పైపులు లాగివేయడంతో నీళ్లు పైపుల ద్వారా కిందకి పోయిందన్నారు. దీంతో సోమవారం గేట్ వాళ్లు మరమ్మతు చేపట్టి నీళ్లను అరికట్టినట్లు సిడిపిఓ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా అంగన్వాడి కేంద్ర కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. కోతులు రాకుండా సిబ్బందినిఆదేశించారు. సిడిపిఓ వెంట సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్త గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - తొట్టంబేడు: మండలంలోని ఇలగనూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు పాచి పెంచులయ్య సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అక్కడికి చేరుకుని మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్‌సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్వి ఉన్నం వాసుదేవ నాయుడు, నాయకులు వెంకటయ్య, సుబ్ర హ్మణ్యంనాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, పాచి కాలయ్య, పెంచులయ్య, మణి,బుల్లె జయశ్యామ్, పసల సురేష్, నక్క రమణ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యం
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, ఏ.ఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ

విశాలాంధ్ర - గూడూరు : భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని , భవన నిర్మాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, ఏ. ఐ.టి. యూ.సి నియోజవర్గ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏ.ఐ.టి.యు.సి) అనుబంధం ఆద్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , ఏ. ఐ.టి. యు. సి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ మాట్లాడు తూ రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం,వైసిపి ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లోని నిధులను ఇతర అవసరాలకు మళ్లించి వాడుకున్నారని ఎద్దేవా చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని 40 వేలకు పైగా రాష్ట్రంలో పెండింగ్ క్లైములు పరిష్కారానికి నోచుకోకుండా ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలి పారు. పెండింగ్ క్లైములును వెంటనే పరిష్కరించాలని పేర్కొ న్నారు.భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ప్రసవా లకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని పేర్కొన్నారు.అలాగే చాలా ప్రమాదాలలో చాలామంది కార్మికులు అంగవైకల్యం చెందారని కొంతమంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు వెంటనే తక్షణమే వారికి అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం గూడూరు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మీరా భాయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికు లకు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ ఏవో శిరీషకి వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్ర మంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ , చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, సునీల్, వెంకట య్య , మస్తాన్, రవీంద్ర, దస్తాగిరి, జిలానీ, బాల, పురుషోత్తం, మణి, వెంకటేష్, కరిముల్లా, మా భాషా, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని విమర్శించే అర్హత వైసిపి నాయకులకు లేదని కక్ష సాధింపు చర్యలు కూటమి ప్రభుత్వంలో ఉండవని వైసీపీ ప్రభుత్వంలోనే అక్రమ కేసులు పెట్టడం అరెస్టులు చేయడం జరిగిందని అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సూచించారు గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ చిల్లకూరు మండలం మోమిడి గ్రామంలో ఆదివారం వైసిపి నాయకులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీలు విలేకరుల సమావేశం నిర్వహించి చేసిన వ్యాఖ్య లను ఖండిస్తున్నామని అన్నారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తుందని గత వైసిపి ప్రభుత్వం లో రౌడీయిజాన్ని ప్రోత్సహిం చి అనేక అక్రమాలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. మేము ఎక్కడ ఎవరి మీద అక్రమ కేసులు పెట్టలేదని గత వైసిపి ప్రభుత్వంలో పనిచేసిన పోలీస్ అధికారులు ఇప్పటికీ పని చేస్తున్నారని తెలి పారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు భాస్కర్ రెడ్డి ,నల్లపురెడ్డి వినోద్ రెడ్డి ,బిల్లు చెంచురామయ్య వెంకటేశ్వరరాజు, మట్టం శ్రావణి రెడ్డి , గుండాల లీల వతి, దశరథరామిరెడ్డి,రహీం,పెంచలయ్య,, ,తదితరులు పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు ఎనలేనివి

- పంచాయతీరాజ్ ఈ.ఈ. రమణయ్య.

విశాలాంధ్ర - గూడూరు : లయన్స్ క్లబ్ గూడూరు వారి ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని జాతీయ ఇంజనీర్ల దినోత్సవం ను పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయం లోని మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీ రాజ్ ఈ ఈ బి. రమణయ్య మాట్లాడు తూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య. అని కొనియాడారు. భారత దేశమే కాక ప్రపంచ దేశాల్లో కూడా నూతన సాంకేతికతను అందించిన గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని పేర్కొ న్నారు. నేటి యువ ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనిపించిన వివిధ శాఖల 12 మంది ఇంజనీర్లను సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ అధ్యక్షులు అక్కన రమణయ్య అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ సమావేశ మందు రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. గిరినాథ్, డి ఈ ఈ లు టి. శ్రీనివాసులు, ఎస్. చైతన్య కుమార్, టి. శ్రీనివాసులు రెడ్డి, ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్ పి. ఆర్. గిరినాథ్, ఎలక్ట్రిసిటీ చిల్లకూరు అసిస్టెంట్ ఇంజనీర్ బి. శేషాద్రి, రిటైర్డ్ ఏఈ బీ. సీనయ్య, ఇలియాజ్ అహ్మద్, లయన్స్ క్లబ్ ప్రముఖులు షేక్ రియాజ్ అహ్మద్, మల్లెమాల మురళి రెడ్డి, వాకాటి రామ్మోహన్, జగదీష్, శివయ్య, సెక్రటరీ రవిచంద్ర, ట్రెజరర్ వీరేంద్రనాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ సత్తార్ హుస్సేన్, రామచంద్రయ్య , డి.కృష్ణ బాబు , ఇంజనీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

తోట కృష్ణయ్యకు కళా విభూషన్ అవార్డు

విశాలాంధ్ర - వెంకటగిరి: తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగిన శ్రీకృష్ణ దేవరాయ కళా దర్బార్ (రాయలసీమ రంగస్థలి 35వ వార్షికోత్సవం) కార్యక్ర మంలో,శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ తెలగ ట్రస్ట్, వెంకటగిరి చైర్మన్ శ్రీ తోట కృష్ణయ్యసంవత్సర కాలంలో శ్రీకృష్ణదేవ రాయలకు సంబంధించిన విశిష్టమైన కార్యక్రమాలను విజయవం తంగా నిర్వహించిన సందర్భంగా "కళావిభూషణ్" బిరుదుతో సన్మా నించి, మెమెంటో అందజేయడం జరిగింది.ఈ వేడుకకు అతిరథ మహారథులు హాజరై, మాజీ టిటిడి అధికారి రవణ ఆధ్వర్యంలో, శ్రీ గోపీనాథ్ రెడ్డి అధ్యక్షతన, రాజాసెక్రటరీగా ఈ కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది.ఈ అవార్డు నాకు అందించిన సందర్భంగా, శ్రీకృష్ణదేవరాయ కళా దర్బార్ - రాయలసీమ రంగస్థలి, తిరుపతి వారిక ధన్యవాదాలు తెలియజేశారు.

దసరాకు డిఏ ప్రకటించాలి

ఏపీఎన్జీవో జిల్లా అడ్ హాక్ కమిటీ చైర్మన్ సురేష్ బాబు

విశాలాంధ్ర-సత్యవేడు: ఏపీఎన్జీవో ఉద్యోగులకు దసరాకు ఒక డిఏను ప్రకటించాలని ఏపీ ఎన్జీవో జిల్లా అడ్ హాక్ కమిటీ చైర్మన్ సురేష్ బాబు కోరారు.సోమవారం సత్యవేడు ఎన్జీవో భవనంలో జరిగిన సభ్యుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవోస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు. పిఆర్సి కమిషన్ను ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచిన ఏపీ ఎన్జీవో ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన కోరారు. తదనంతరం ఏపీ ఎన్జీవో సత్యవేడు తాలూకా నూతన కార్యవర్గం ఎన్నికపై చర్చించారు.వచ్చే నెలలో నూతన కార్యవర్గం ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో ఏపీ ఎన్జీవో జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ రఘు,ట్రెజరర్ లలిత్ కుమార్,సభ్యులు శ్యాముల్, ఓం ప్రసాద్, ముత్యాలయ్య, నితిన్, వినోద్, కాంచన తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం గంగమ్మ గుడిలో హిందీ దివస్

విశాలాంధ్ర-ఎస్ఆర్ పురం: మండలంలోని గంగమ్మ గుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కళావతి హిందీ భాషకు ప్రత్యేక స్థానం ఉందని, హిందీ నేర్చుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా సులభంగా కమ్యూనికేట్ చేయవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. హిందీ దివస్ వేడుకలో విద్యార్థుల క్రియాత్మకతను ప్రోత్సహించేందుకు వ్యాసరచన, డ్రాయింగ్, హిందీ పాటలు వంటి వివిధ పోటీలను నిర్వహించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్యంగా హిందీ పాటలపై విద్యార్థులు నాట్య ప్రదర్శన నిర్వహించి, ఆ కార్యక్రమానికి హాజరైన వారిని ఎంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు పద్మశ్రీ, బాలాజీ, చంద్రశేఖర్, బాబు, మహేష్, సత్య, సరోజమ్మ, జానకి దేవి, అరుణకుమారి, ప్రసన్నకుమారి, లోకనాథం పాల్గొన్నారు.

జిల్లాలో 1408 మంది టీచర్ పోస్టులకుఎంపిక

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో 14 08 మంది టీచర్ పోస్టులకు ఎంపికైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 14 78 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా అందులో 1408 మంది అభ్యర్థులు టీచర్లుగా ఎంపికయ్యారు. మిగిలిన 70 పోస్టులకు ఎవరు అర్హత సాధించుకోవడంతో ఈ పోస్టులు ఖాళీగా మిగిలిపోయాయి. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీలో మెరిట్ జాబితాను పరిగణలోకి తీసుకొని జిల్లాల వారీగా టీచర్ పోస్ట్ ఎంపికైన అభ్యర్థులను ప్రకటించింది. ఇటీవల డీఎస్సీలో మెరిట్ జాబితా ప్రకారం అభ్యర్థుల సర్టిఫికెట్లను జిల్లా విద్యాశాఖ అధికారులు పరిశీలించడం జరిగింది. అయితే పలువురు అభ్యర్థుల కు సంబంధించి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిన పోస్టింగ్ రాకపోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. రోస్టర్ పాయింట్లకు అనుగుణంగానే పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని, ఏదైనా అభ్యంతరాలు ఉంటే రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు ఆపిల్ చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారులు సూచించారు.

మొబైల్ ఐఈసి ప్రచార వాహనం ప్రారంభించిన

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాలతో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి కార్యాలయం ఆధ్వర్యంలో మొబైల్ ఐఈసి (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) ప్రచార రథం సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డిఎంహెచ్వో డా. బాలకృష్ణ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ.. ప్రభుత్వం విడుదల చేసిన నూతన ప్రచార పుస్తకాలు, పత్రికలు, క్యూ ఆర్ కోడ్ పత్రాలు ప్రదర్శించి అవిష్కరించారు. ఈ ఐఈసి వాహనం ద్వారా ఎచ్ఐవి, ఎయిడ్స్, లెప్రసీ, టిబి సంబంధిత అవగాహన కార్యక్రమాలు సమగ్రంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రచార రథం జిల్లాలో నిర్దేశిత ప్రదేశాలు, పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో చేరి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు, నిర్లక్ష్యంతో కూడిన అపోహలను తొలగించేందుకు ముఖ్య పాత్ర వహిస్తుందని అన్నారు. ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి గురించి సరైన సమాచారం అందించడం, ముందస్తు పరీక్షలు, సరైన చికిత్స పద్ధతులు, జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డా.శైలజ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం నుండి కోటిరెడ్డి, సురేంద్ర, మంజునాథ్ పుల్లయ్య, డా. రాజు నాయక్, మురళి తదితర అధికారులు, పలువురు స్వచంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులకు స్వామిత్ర సేకరణ విధానంపై. చెత్త సేకరణ విధానంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేక అధికారి రవికుమార్ నాయుడు తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త సేకరణ పై గ్రామాలలో తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ సుధాకర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వస్థనారి శక్తివంతమైన కుటుంబ అభియాన్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయతీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో స్వస్థనారీ శక్తివంతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమము ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు జరుగుతుంది. కావున ఎంఎల్హెచ్పి, సిహెచ్ఓ, ఆశాలకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం జరపడమైనది. ఈ కార్యక్రమంలో పౌష్టికాహారం సలహాలు క్యాన్సర్ పరీక్షలు మాత సంరక్షణ సేవలు శిశు సంరక్షణ వ్యాక్సినేషన్ ఈఎన్టీ సేవలు డెంటల్ మరియు ఇఎన్టి పరీక్షలు కుటుంబ నియంత్రణ సలహాలు గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ హెచ్ఎస్ తిరుమలమ్మ సిహెచ్ఓలు పాల్గొన్నారు.

వాహన మిత్ర పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాహనమిత్ర పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు సుబ్బయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో వాహనమిత్ర పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. పథకాన్ని ఆటో డ్రైవర్లు మరియు క్యాబ్ డ్రైవర్లుసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ కాళహస్తి ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఈనెల 16, 17 వ తేదీలలో తమపరిధిలోని సచివాలయంలో తమ వాహనాల ఆర్ సి సర్టిఫికెట్ ఎఫ్ సి సర్టిఫికెట్స్ మీ ఆధార్ కార్డు రేషన్ కార్డు కొత్తగా వచ్చిన కరెంట్ బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని వెళ్లి వాహనాలకు సంబంధించిన అన్ని పేపర్స్ ను సచివాలయ సిబ్బందికి మీరు ఇచ్చి మీ పేరు నమోదు చేసుకొవాలన్నారు. వాహన మిత్ర పథకాన్ని 15 వేల రూపాయలు పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని పలువురికి చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణీ చేశారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాకాల మండలానికి సంబందించిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ సహయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పగల మనరానికి చెందిన కొంతమంది అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకోరావడంతో ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వారి సమస్యలను వివరించారు. తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సిఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు కాగా ఆ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పులివర్తి నాని సోమవారం పంపిణీ చేశారు. కష్టకాలంలో తమ కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి భాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైఫిల్ షూట్ స్టేట్ మీట్‌కి శ్రీ గాయత్రి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-గూడూరు: ఎస్.జి.ఎఫ్.ఐ .స్పోర్ట్స్ లో భాగంగా జిల్లా స్థాయి లో గూడూరు పట్టణములోని ఎస్ఎస్ స్పోర్ట్స్ అకాడమీ నందు జరిగిన రైఫిల్ షూటింగ్ పోటీలలో అండర్ -14 విభాగంలో శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు తేజస్వి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, ఈప్సిత శ్రీ జిల్లా స్థాయిలో మూడవ స్థానం సాధించి స్టేట్ మీట్ కి ఎంపిక అయినట్లు కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమములో పిడి కరిముల్ల , కోచ్ జయశంకర్, వ్యాయమ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు 'ఈపోస్' యంత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం లోని వరదయ్య పాలెం, సత్యవేడు, బుచ్చినాయుడు కండ్రిగ మండలాలకు సంబంధించిన రేషన్ డీలర్లకు కొత్త ఈపోస్ (ఎలక్ట్రానిక్ ప్రజా పంపిణీ వ్యవస్థ) యంత్రాలను రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో రెవిన్యూ డిటి వెంకటేశ్వర్ పలువురు రేషన్ డీలర్లకు ఈపోస్ యంత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిటి వెంకటేశ్వర్ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు పాత ఈపోస్ యంత్రాలను వెనక్కి తీసుకొని కొత్తవి ఇస్తున్నామన్నారు. పాత ఈపోస్ యంత్రాలు తరచూ మరమ్మతులకు గురికావడంతో ప్రభుత్వం కొత్త యంత్రాలను కేటాయించినట్టు ఆయన గుర్తు చేశారు. ఈ యంత్రాల వల్ల లబ్ధిదారులు ఈపోస్ యంత్రాల ద్వారా రేషన్ సరుకులను తీసుకోవచ్చును అన్నారు. ఇందులో భాగంగానే సత్యవేడు మండలంలో 55 మంది డీలర్లకు, వరదయ్యపాలెం 43 మందికి, బుచ్చినాయుడు కండ్రిగ 28 మందికి ఈపోస్ యంత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఒక్కో ఈపోస్ యంత్రం ధర 35 వేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండలాధ్యక్షుడు సునీల్ జైన్, పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని తహసిల్దార్ శ్రీదేవి ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ సిబ్బందితో తహసిల్దార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారం వీఆర్వోలు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యను సిద్ధ శుద్ధితో పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించిన వాటిపై దృష్టి పెట్టాలన్నారు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు రెవిన్యూ కార్యాలయం వస్తుంటారు. అధికారిగా మనం చేయవలసిన పనులు చేయాలన్నారు. బాధ్యతగా వ్యవహరించాలని ఆగ్రహం చెందారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విధులకు ఎంపిడిఓ డుమ్మా

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టడంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కీలకపాత్ర. అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు కేంద్ర బిందువుగా ఉంటూ ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందించడంలో వీరిదే ప్రధాన బాధ్యత మండల కేంద్రంలోని ఇన్ చార్జ్ ఎంపీడీవో మోతి సోమవారం విధులకు గైర్హాజరు అయ్యారు. కాళీ కుర్చీ దర్శనమిచ్చింది. దీంతో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అధికారులు లేకపోవడంతో సమస్యదారులు నిరాశతో తిరిగి వెళ్లారు. కొంతమంది వికలాంగులు సమస్య పరిష్కారం కాలేదు వచ్చారు. వారి సమస్యను ఎవరికి చెప్పుకోలేక వెళ్ళిపోయారు. జిల్లా అధికారుల స్పందించి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులను సమయపాలన పాటించాల్సిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

బాలసుబ్రమణ్యం మృతదేహానికి శంకర్ రెడ్డి నివాళి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం ఎన్ఆర్ అగ్రహారం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ మండల ప్రధాన కే. బాలసుబ్రమణ్యం (75) మృతదేహానికి టిడిపి నియోజకవర్గ కార్యక్రమ సమన్వయకర్త శంకర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఎన్ఆర్ అగ్రహారం స్వగృహంలో బాలసుబ్రమణ్యం మృతి చెందారు.సమాచారం అందుకున్న శంకర్ రెడ్డి స్థానిక టిడిపి నేతలు చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్, రాధాకృష్ణ, శ్యాం ప్రసాద్ రెడ్డి, శివయ్య, హేమభూషణం, వాసు, మురళి (చికెన్ చిన్న) సర్పంచ్ బాలాజీ, రాజశేఖర్ రెడ్డి, రూబెన్ తదితరులతో కలిసి ఎన్ ఆర్ అగ్రహారం గ్రామానికి చేరుకుని బాల సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. బాల సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అక్కడి నుంచి టిడిపి నేతలు వెంట రాగ కొత్తమారికుప్పం పంచాయతీ అమావాస్ రెడ్డి కండ్రికలో అనారోగ్య కారణాలవల్ల మృతి చెందిన తాండవ కృష్ణ(52) మృతదేహాన్ని శంకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. స్థానిక టిడిపి నేతలు అమావాస్ రెడ్డి, దేవేంద్ర తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

- 46,000 పెండింగ్ క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు అమలులో లేకపోవడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు ఇప్పటికీ అమలులోకి రాకపోవడం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. గత పర్వతం సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిన విషయం, అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో నారా లోకేష్, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీలు ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈ కూటమి ప్రభుత్వం 1996 చట్టం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను కార్మికులకు అందజేయాల్సిన బాధ్యత కలిగి ఉందని, కానీ ఇప్పటి వరకు 46 వేలు పెండింగ్ క్లెయిమ్స్‌ను విడుదల చేయడం లేదని ఇది నిరాశ కలిగించే అంశమని అన్నారు. బిల్డింగ్ వర్క్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా అనేక వినతిపత్రాలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కి సమర్పించినప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన పనిముట్లు ఇప్పటికీ లేబర్ ఆఫీస్‌లో తుప్పు పట్టిపోతున్నాయని అన్నారు. నిజమైన కార్మికులకు వాటిని అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే, పట్టణ మండల ప్రాంతాల్లో కార్మికులు ఇంటికి అద్దె కట్టుకోలేక కుటుంబ పోషణలో కష్టాలు పడుతున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడం కార్మికుల జీవన ప్రమాణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఆయన తెలియజేశారు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోని, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని ఏఐటీయూసీ తరఫున డిమాండ్ చేశారు. లేకపోతే చలో విజయవాడలో కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్ర వ్యాప్త ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి సిన్నాం పెంచలయ్య సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎండి రవి బిల్డింగ్ వర్క్ సీనియర్ అధ్యక్షులు కత్తిరవి బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రవి హరిబాబు చంద్రబాబు ఆదం బాబు రత్నం ఆనంద రెడ్డి భాష కొండయ్య రాజారెడ్డి వీరయ్య పాల్గొన్నారు.

వ్యాధుల కాలం అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రేణిగుంట: వ్యాధుల కాలం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎం.పీ. హెచ్వో, నాగరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య తెలియజేశారు. సోమవారం కృష్ణాపురం గ్రామం నందు ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల నందు రోడ్లపై నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అలాగే ఇళ్ల మధ్యలో పేడ దిబ్బలు ఉంచరాదని ఊరికి దూరంగా పేడదెబ్బలను ఉంచాలని కోరారు. ప్రతి 15 రోజులకు ఒకసారి తాగునీటిని క్లోరినేషన్ చేయాలని సూచించారు. తాగునీటి పరిసర ప్రాంతాల్లో పైప్ లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాశి వడపోసిన నీళ్లు మాత్రమే తాగాలన్నారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలన్నారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసుకోవాలని తెలియజేశారు. సీజనల్ వ్యాధులతో పాటు డయేరియా వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. ఆరోగ్యశాఖ సిబ్బందికి గ్రామస్తులు సహకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్, ఎం.ఎల్.హెచ్.పి. ఆయుష, ఆశా కార్యకర్త లక్ష్మీ ప్రసన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో మహిళా సాధికారిక సభ్యులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతిలో జరిగిన జాతీయ మహిళా సాధికార సదస్సుకు హాజరైన సభ్యులు కొందరు సోమవారం శ్రీకాళహస్తీస్వరాలయానికి విచ్చేశారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి తదితరులు వీరికి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేయించారు. దర్శనం తర్వాత మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వదించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వీరికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరి వంశీ, జాతీయ మహిళా సాధికార సభ్యులు ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలోని ప్రసాదాల తయారీ పరిశీలించారు. భక్తులకు చిన్న లడ్డూలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు స్వాగత ఏర్పాటు చేశారు.

మాకు ఇచ్చిన వ్యవసాయ భూములను కాకులెత్తుకెళ్లాయా..!

తుహసీల్దారు ఎదుట తమ గోడును వెళ్లబోసుకున్న రంగంపేట యానాది కాలనీ వాసులు

విశాలాంధ్ర-పూతలపట్టు: సుమారు 20 సంవత్సరాలు కాలంగామాకు ఇచ్చిన వ్యవసాయ భూములను కాకి లు ఎత్తుకెళ్లిందా అంటూ సోమవారం పూతలపట్టు తాసిల్దార్ రమేష్ బాబుకు రంగంపేట యానాదివాసులు అర్జీలు ఇచ్చి వేడుకున్నారు. చిన్న పిల్లవాడు ఏడుస్తుంటే చాక్లెట్ కొనిస్తే ఏడుపు ఆపేస్తామనే ఉద్దేశంలో ఉన్నట్టు మా భూములు కూడా కాకులు ఎత్తుకుపోయిందేమోనని భయంగా ఉందని వాళ్లు తెలిపారు. ఈ వ్యవహారం చూస్తుంటే మూలిగేనక్కపై తాటికాయ పడినట్లు ఉందని వాళ్లు ఆవేదన చెందుతున్నారు. తేనేపల్లి పంచాయతీ ఎస్టి ఏరుకుల కులానికి చెందిన కొంతమంది బాధితులు సోమవారం పూతలపట్టు తాసిల్దార్ రమేష్ బాబుకు అర్జీలు ఇచ్చి తన బాధను వెల్లడించారు. పూతలపట్టు మండలం తేనేపల్లి పంచాయతీ ఎరుకుల కులానికి చెందిన కొంతమందికి అప్పటి ప్రభుత్వం 2005వ సంవత్సరం తల 50 సెంట్లు భూమిని ఇస్తూ దానికి పట్టాదారు పాసుపుస్తకం పట్టా ఇచ్చారని వారు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు ప్రజా ఫిర్యాదుల ప్రయోజన కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు అందరూకలిసి ఒక్కొక్కరిగా అర్జీలు ఇచ్చి ఆయనతో మొరపెట్టుకున్నారు. ఆ భూములు ఆన్లైన్లో కూడా నమోదు అయ్యాయని అయితే అప్పటి నుంచి రైతు భరోసా పిఎం కిసాన్ ప్రస్తుతం ఇప్పుడు అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా తమ ఖాతాలో జమవుతూ ఉందని తన బాధనే తాసిల్దార్ కు తెలియపరిచారు అయితే తేనెపల్లి వీఆర్వో మీకు ఇక్కడ భూములు లేవని చెప్పారని వారు తాసిల్దార్ కు తెలియపరిచారు మాకు ఇచ్చిన భూములు ఏమైపోయిందని వారు తాసిల్దార్ని ప్రశ్నిస్తున్నారు భూములు ఇచ్చి 20 సంవత్సరాలు గడుస్తున్నప్పుడు కి మా భూమి ఏమైందని వారు ఆందోళన చెందుతున్నారు అందులో బాధితులు జయలక్ష్మి. సుధా .శ్యామల .విజయ. పావని మలర్ కలయివాని సరస్వతి. సుభాషిని. వారితో పాటు చాలామంది బాధితులు వీరులో ఉన్నారు దీనికి తోడు మండలములోని చిటిపిరాళ్లకి చెందిన ఒక రైతు కొంతమంది నోచుపల్లి. చెందినవారు తమ స్వాధీనంలో ఉన్న 20 సంవత్సరాలు తమ ఆధీనంలో ఉన్నభూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు అదే విధంగా కొత్తకోట పంచాయతీ శ్రీపురం అరుంధతి వాడక చెందిన వారికి బియ్యం కార్డు తొలగించారని వాళ్ళు తాసిల్దార్ వద్ద వాపోయారు. తమ బియ్యం కార్డు కొన్ని సంవత్సరాలుగా బియ్యం తీసుకుంటున్నామని కొన్ని కారణాలవల్ల ఇక్కడ బియ్యం పొందలేకపోయామని బియ్యంకార్డు పునరుద్దించాలని వారు కోరారు కొంతమంది భూములు ప్రభుత్వ భూమి ఖాతాలో ఉందని ఆయనకు అర్జీలు ఇవ్వడం జరిగింది. అందరి వద్ద తాసిల్దారు రమేష్ బాబు అర్జీలు తీసుకొని ఈ విషయాలని జిల్లా స్థాయి అధికారులకు తెలియపరుస్తానని ఆయన బాధితులకు చెప్పడం జరిగింది. ఇలాంటి సమస్యలు ఎంతోమంది మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్నారని కొంతమంది బాధితులు వాపోతున్నారు.

జనసేన అగ్ర నేతలకు దసరా ఉత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని చదల గ్రామం లో వెలిసి ఉందు చౌడేశ్వరి దేవి అమ్మవారి దసరా ఉత్సవాలను ఆలయ ట్రస్టు వ్యవస్థాపకులు ఎన్.వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుండి అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఈ దసరా ఉత్సవాలకు ప్రత్యేక అతిథులుగా రావాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శాసనమండలి సభ్యులు శ్రీ కొణిదల నాగబాబును అలాగే జనసేన పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఏపీ టీడీకో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌ను ఎన్.వేణుగోపాల్ రెడ్డి నేరుగా మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి సభ్యులు నరేందర్ రెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ముక్కంటిని దర్శించుకున్న దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో కొలువై ఉన్న వాయులింగేశ్వరుని సోమవారం రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్ దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఈవో, ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వ దించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన భక్తులతో మాట్లాడి ఆలయంలో సౌకర్యాలపై ఆరా తీశారు. లడ్డూపోటును పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి ఏఈవో మోహన్, విద్యాసాగర్, పర్యవేక్షకులు నాగభూషణం, సుదర్శన్, ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని మంగళం పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సోమవారం సందర్శించడం జరిగింది. ఆయన సచివాలయంలో ఉన్న ఉద్యోగులతో సమావేశమై సచివాలయానికి ప్రజలు నుండి వచ్చే సమస్యలను ఎప్పటిక ప్పుడు పరిష్కరించాలని సూచించడం జరిగింది. అంతేగాక గ్రామంలో మౌలిక వసతులపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు చేపట్టి శుభ్రత పాటించాలని సూచించారు. దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రమణ్య స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రామకుప్పం: మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో వెలిసి ఉన్న శ్రీ వళ్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు లో భాగంగా సోమవారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణల మధ్య ఆలయ నిర్వాహకులు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో నిర్వహించే ఉత్సవాలకు మన రాష్ట్ర ప్రజలతో పాటు సరిహద్దు రాష్ట్రాలైన కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రాలకు చెందిన భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం ఆలయ చుట్టుపక్కల ఉన్న శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి, శనీశ్వర స్వామి, ఆంజనేయస్వామి, వినాయక స్వామి, నాగుల పుట్ట ఆలయాలతో భక్తాదుల సందడి నెలకొంది ఈ సందర్భంగా అర్బన్ సీఐ మల్లేష్ యాదవ్, మరియు ఎస్ఐ వెంకట మోహన్, లు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో భక్తాదులకు త్రాగునీటి నీటి సౌకర్యం తోపాటు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు దళిత వాడకు చెందిన సూర్య కుమార్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అతనికి పూతలపట్టు శాసనసభ్యులు 75 వేల రూపాయలు చెక్కును సోమవారం చిత్తూరు తన కార్యాలయంలో అందజేశారు. సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా గత నెల పూతలపట్టు దళితవాడలో తెలుగుదేశం పార్టీ నాయకుడు గుంటూరు మురళి ఇంటింటా కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఆ కార్యక్రమంలో సూర్యకుమార్ అతని భార్య పిల్లలు తనకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆసుపత్రికి పెట్టిన ఖర్చులు ఇవ్వాలని అతనికి తెలియజేశారు ఈ విషయమై గుంటూరు మురళి సమస్యను పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు దీంతో స్పందించిన ఎమ్మెల్యే అతనికి 75 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేశారు. షుగర్ వల్ల కాలు తీసేయడంతో నడవలేని పరిస్థితిలో ఉన్న సూర్య కుమారు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళిఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అందుకు స్పందించిన ఎమ్మెల్యే మురళీమోహన్ ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఉద్దేశంతోకుటుంబానికి మేము అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు. ఆ విధంగానే ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని సోమవారం తన కుటుంబానికి 95 వేల రూపాయలు చెక్కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మౌళి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: రైతులు వేసిన పంటలకు గిట్టుబాట ధర కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలంలోని పలువురు రైతులను ఆయన కలిసి పంటల వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోతూ వారి కుటుంబాలను పణంగా పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు,మహేష్, సంతోష్, జోసెఫ్, చరణ్, అల్లావుద్దీన్, సారథి, రాజేష్ పాల్గొన్నారు.

దగ్గుపాటి పురంధేశ్వరికి ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతిలో జరుగుతున్న జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరైన దగ్గుపాటి పురంధేశ్వరికి సోమవారం బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప తన కుమారుడు తరుణ్ తో కలసి ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆమెను కలంకారీ వస్త్రంతో సన్మానించారు. మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రగతి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పురందేశ్వరి పిలుపునిచ్చారు.

మందిరం దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని శ్రీ సత్య సాయి మందిరం దారిని ఆక్రమించుకున్న ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని శ్రీ సత్య సాయి స్పిరిచువల్ అండ్ సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా గూడూరు పట్టణంలోని కుమ్మరి వీధిలోని 13/22 డోర్ నెంబర్ గల మందిరంలో ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. 2003వ సంవత్సరంలో మందిరానికి ఉత్తర వైపు ఉన్న 20.4 అంకనములు స్థలము రిజిస్టర్ పత్రం ద్వారా పొంది ఉన్నాము. సదరు స్థలంలో కట్టుబడి కట్టుకొనుటకు మున్సిపాలిటీ అనుమతి తీసుకున్నాము. ఉత్తర వైపున ఉన్న ఉమ్మడి దారిని ఓ వ్యక్తి, అతని కుటుంబసభ్యులు ఆక్రమించి మందిరం నిర్మాణ పనులకు ఆటంకం కల్గిస్తున్నారన్నారు. దారిలో పోల్స్ నాటి ట్రాక్టర్, ఇతర వాహనాలు రాకుండా ఆటంకం కల్గిస్తున్నారన్నారు. ఆ వ్యక్తి, కుటుంబసభ్యులకు 2010 కోర్టు తీర్పు ప్రకారం కుమ్మరి వీధిలో నుంచి నివాసమునకు దారి హక్కు లేదన్నారు. తమరు పరిశీలించి న్యాయం చేయాలని తహసీల్దార్‌కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వెంకట సురేష్, ఎస్.ఎల్.ఎన్. స్వామి, దాము ప్రతాప్, ఆనంద్, మల్లికార్జునరావు, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని కొమ్మనేటూరు గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి దుకాణాన్ని ఢీ కొన్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. వెంకటగిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గూడూరు నుంచి వెంకటగిరికి ప్రయాణికులతో వెళుతుంది. కొమ్మ నేటూరు గ్రామసమీపంలో అకస్మాత్తుగా మోటారుసైకిల్ బస్సుకు అడ్డురావడంతో ప్రమాదాన్ని తప్పించబోయి బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బసెల్లరును, పక్కనే ఉన్న శ్రీనివాసులు అనే వ్యక్తికి చెందిన దుకాణాన్ని ఢీకొని నిలిచిపోయింది. దీంతో బస్సు ముందుభాగం అద్దం ధ్వంసమైంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

నత్తం కండ్రిగ దళిత వాడలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి

- దోమలు మందు పిచికారి చేసి విష జ్వరాల బారిన పడకుండా ప్రజలను కాపాడాలి

- సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి మున్సిపాలిటీలో ఉన్న 9వ వార్డు నత్తం కండ్రిగ దళితవాడలో సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు భాష అధ్యక్షతన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితవాడలో డ్రైనేజీ కాలువలు. ప్రధాన వీధిలో పూర్తిగా లేనందున మురుగు నీరు అంతా నిల్వ ఉండటం వలన దోమలు ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని లైట్లు వీధి దీపాలు పూర్తిగా వెలగడం లేదు అందువలన రాత్రి సమయంలో బయటికి రావాలన్నా పిల్లలు మహిళలు చీకటిలో భయపడుతున్నారు కావున వీధి దీపాలు వెలిగించాలని కోరడం జరిగింది. అనంతరం ఈరోజు మున్సిపాలిటీ అన్ని వార్డులలో దోమలు ఎక్కువ అయినందున దోమలు మందు ఉపయోగించి దోమలను అరికట్టాలని అదేవిధంగా దోమల బారి నుంచి ప్రజలను కాపాడాలని సిపిఐ పార్టీగా కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరిశీలించి డ్రైనేజీ సమస్యను వీధిలైట్లను సంబంధించిన వారితో మాట్లాడి లైట్లు వేస్తామని దోమలు మందు పిచికారి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పతా నాయకులు భాషా 9వ వార్డు అధ్యక్షులు మహేంద్ర నాయకులు మత్తు నాగురుపాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరాయ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఏపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అసోసియేషన్ అతిథి గృహ ప్రాంగణంలో మోక్షగుండం విగ్రహాన్ని ఏపిఎస్పిడిసిఎల్ సీఎండి కె.సంతోషరావు, పూర్వపు సిఎండిలు కలాల రంగనాథం, పంగూరు గోపాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మోక్షగుండం సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆదనపు ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, డిస్కమ్ కార్యదర్శి పుల్లా బాలాజీ, ఉపాధ్యక్షులు ఉయ్యాల రమేష్, బ్రాంచ్ సెక్రటరీ కె.జయప్రకాష్, సభ్యులు మునిప్రసాద్, భాస్కర్ నాయుడు, స్వాతి, రవికుమార్, వెంకటలక్ష్మి, గుణశేఖర్, మాధవ రావు పాల్గొన్నారు.

వడమాల పేట 'బాక్సర్లు' రాష్ట్రస్థాయికి

విశాలాంధ్ర-పుత్తూరు: వడమాల పేట 13వ తేదీ శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుచానూరు వేదికగా ఉమ్మడి చిత్తూరు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో బాక్సింగ్ అండర్ 14, 17, 19 బాల బాలికల జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీ డాక్టర్ బాబు మరియు తిరుపతి జిల్లా సెక్రటరీలు కిషోర్ కుమార్ మరియు భార్గవి దేవి పర్యవేక్షించారు. ఈ ఎంపిక పోటీలకు హాజరైన వడమాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 14 కేటగిరిలో తనుష్ 8వ తరగతి 30 కిలోల విభాగంలో, వినయ్ కుమార్ 9వ తరగతి 46 కిలోల విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు అక్టోబర్ మొదటి వారంలో విజయనగరం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణానవనీతం మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని కోరారు.

వైభవంగా కామధేను వాహనసేవ

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాలమండలం. శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవా ల్లో భాగంగా సోమవారం 19వ రోజు రాత్రి కామధేను

వాహనసేవ వైభవంగా సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారు కాణిపాకం పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఆలయ అధికారులు, కామదేను వాహన ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి సబ్ జైలులో రిమాండు ఖైదీలకు సోమవారం స్టెప్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. అంతకుమునుపు వారికి పరీక్షలు

నిర్వహించారు. స్టెప్స్ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి కారణాలు... ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో పవన్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్. బి.కే.ఆర్‌లో ఇంజనీర్స్ డే

విశాలాంధ్ర-కోట: కోట మండలం విద్యా నగర్ లోని ఎన్.బి.కే. ఆర్ లో భారతరత్న డాక్టర్ మోక్షగుండం

విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ కుమార్ రెడ్డి విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తన ఇంజనీరింగ్ నైపుణ్యం, పరిజ్ఞానంతో దేశాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేసేలా అహర్నిశలు కష్టపడిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యను భారతీయ ఇంజనీరింగ్ పితామ హుడిగా అభివర్ణించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ నేటి భారతీయ నవయువ ఇంజనీర్లు సమాజంలో ప్రస్తుతం ఎదురుకుంటున్న వరదలు వంటి సమస్యలకు ఇంజనీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశం ముందుంచాలని, అప్పుడే మనం విశ్వేశ్వరయ్య కన్న కలలు ఆశయాలు సాధించిన వారమవుతా మని తెలియజేసారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు కళాశాల డైరెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు,సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.వి.సుబ్బారెడ్డి, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ డి.శ్రీనివాస్, సివిల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఇన్ చార్జ్ పి.దిలీప్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులకు భూములు అందజేయాలి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సిజే ఎస్ఎఫ్ కింద గిరిజను లకు భూములు అందజేయా లని సిపిఐ నాయకులు

మోదుగుల పార్థసారథి సోమవారం సూళ్లూరుపేట ఆర్డిఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య సూళ్లూరుపేట సమితి మా గ్రామంలో సర్వే నెం6లో య539.56సెంట్లు భూమిని గిరిజనులకు ఇవ్వాలని సూళ్లూరుపేట నియోజకవర్గ కొత్తపల్లి గ్రామంలోసర్వే నెం6లోయ539.56సెంట్లు భూమి ఉన్నది గతంలో కొంత 180 ఎకరాలు మాగిరిజనలకు సిజేఎస్ఎఫ్ కింద భూములు పంచి ఇచ్చారు. తరువాత దానికి అసైన్డ్ పట్టలు కూడ ఇచ్చారు మిగిలిన భూమి లోకివెళ్ళి వ్యవసాయం చెసుకోవాలి అంటె మాగ్రామంలో 70 కుటుంబాలకు గిరిజనులు ఉన్నారు. వ్యవసాయం చెయ్యాలంటె మాగ్రామంలో కొంతమంది గొడవలు దిగుతున్నారు. కావున మాకు తగు న్యాయం చేయాలి. అదే విదంగా మాకు స్మశాన కి స్థలం ఇవ్వాలని కొరడంజరిగింది. గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.బాలయ్య, నాయకులు మోదుగుల పార్థసారథి, ఆనంద్, పి.లక్ష్మీ, వెంకట్రావు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని పాకాల, దామలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సోమవారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుపుతున్నట్లు వైద్యులు తెలిపారు. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ లక్ష్మీ పూజిత, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి,డాక్టర్ హరిత, ఎంపిహెచ్ఈఓ వాట్కిన్స్, ఎంపిహెచ్ఎస్ లు వెంకట్రమణ, చిట్టెమ్మ, అంజలీ దేవి, పిహెచ్సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులచే గ్రామీణ సంత ఏర్పాటు

విశాలాంధ్ర-తడ: పాఠశాల విద్యార్థు లకు ప్రత్యక్ష అనుభవాన్ని తెలియపరిచే విధంగా అండగుండాల మోడల్ పాఠశాల విద్యార్థులచే పాఠ్యాంశాల ప్రత్యక్ష అనుభవాన్ని నేర్పించే క్రమంలో గ్రామీణ సంత ఏర్పాటుచేసి వ్యాపార

మెలకువలను తెలియజేశారు. సోమవారం పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయుడు పల్లం రఘురామయ్య విద్యార్థులచే గ్రామీణ సంత ఏర్పాటు చేయించి సంతలో తుకాల గురించి మార్కెట్ యొక్క ధరల గురించి వివరించారు. మోడల్ ప్రైమరీ స్కూల్ అండగుండాల నందు పాఠశాల విద్యార్థులచే గ్రామీణ సంతను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులకు పాఠ్యాంశాల ప్రత్యక్ష అనుభవాల్ని తెలియజేస్తూ ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమంలో విద్యార్థులుకు తూకాలు గురించి అదేవిధంగా అమ్మకం గురించి మార్కెట్ యొక్క వస్తువుల ధరల గురించి మార్కెట్లో జరిగే మోసాల గురించి మరియు జంక్ ఫుడ్ (అవాంఛనీయ ఆహార పదార్థాలు) గురించి అవగాహన కల్పించడం జరిగింది. పౌష్టిక ఆహారం గూర్చి, పోషక విలువలు గూర్చి విద్యార్థులకు వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఎంతో హుషారుగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉస్మాన్ బాషా, మంజు భార్గవి పాల్గొన్నారు.

ఘనంగా భరత్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువనేత కలవగుంట భరత్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కలవగుంట

భరత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని తొట్టంబేడు మండలం శివనాథపురంలో గల అమ్మ ఆశ్రమంలో అన్నదానం చేశారు. అంతకు మునుపు అక్కడ కేక్ కట్ చేసి వృద్ధులకు, అభిమానులకు పంచి పెట్టారు. కలవగుంట భరత్ రెడ్డి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. భరత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అక్కుర్తి అభయాంజనేయ స్వామికి ఆయన మిత్రబృందం విశేష పూజలు చేశారు. శ్రీకాళహస్తి పట్టణం లోబావి సమీపంలో ఉన్న స్వయంభు స్వామి (అంబలి స్వామి) ఆశ్రమంలో సుమారు 200 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా కలవగుంట భరత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని తొట్టంబేడు మండలంలో ఆయన అభిమానులు ఫ్లెక్సీలు, కేక్ లకు బదులుగా పలు చోట్ల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. రాంబట్లపల్లిలో విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు.

ప్రతి మహిళ ఒక ఆర్థిక శక్తిగా ఎదగాలి

విశాలాంధ్ర-రామచంద్రాపురం: సమాజంలో ప్రతి మహిళ ఒక ఆర్థిక శక్తిగా ఎదగాలని ఇందుకోసం కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలను రూపొందిస్తున్నదని తిరుపతి జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ టియఎన్ శోభన్ బాబు అన్నారు. మండలంలోని సి రామాపురం 1 వ గ్రామ సమైక్య నందు సోమవారం వెలుగు ప్రాజెక్ట్

మరియు పశువర్ధక శాఖ ల సమన్వయముతో గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామసభకు ముఖ్యఅతిథిగా టి యన్ శోభన్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలలో ఆర్థిక సౌలంబన కల్పించడానికి దృష్టి సారించింది అన్నారు. పీఎంఈజీపి, పిఎం ఎఫ్ఎంఇ ఋణాల ద్వారా ప్రతి మహిళ 35 శాతం సబ్సిడీ పొందవచ్చని వివరించారు. మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి కోసం, జీవనోపాదుల పెంపొందించడానికి పాడి పశువుల కోసం లోన్లు దరఖాస్తు చేసిన ప్రకారము లోన్లు మంజూరు చేసుకుని ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు కొనుగోలు చేయడానికి పశువర్ధక శాఖ అధికారులు సూచనలు సలహాలు తీసుకుని కొనుగోలు చేయటం ఎంతో ఉత్తమం అన్నారు. అధికారుల సలహాలు తీసుకోవడం వల్ల కలిగే లాభాలు ఉపయోగాలు తెలియజేసినారు. పశు సంవర్ధక శాఖ వారి సలహాలు,సూచనలు పాటించిక కొనుగోలు చేయడం వల్ల కలిగే నష్టాలు వివరంగా తెలియజేసినారు. వెటర్నరీ డాక్టర్ జయ కిషోర్ మాట్లాడుతూ పశువుల ఇన్సూరెన్స్ మరియు పశువుల నాణ్యత మరియు పాల ఉత్పత్తి కోసం పాటించవలసిన మెలకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియం గురుమూర్తి, కమ్యూనిటీ కోఆర్డినేటర్ టి సుధాకర్, వీవో ఏ వాణి, స్వయం సహాయక సంఘ మహిళలు, తదితరులు హాజరైనారు.

రౌండ్ టేబుల్ సమావేశానికి అడుగడుగునా ఆంక్షలు

- శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అన్నమయ్య భవనంలో కుర్చీలు ఇవ్వొద్దని అధికారుల నుంచి డైరెక్టర్‌పై ఒత్తిడి
- పరిపాలన భవనం ముందరే సమావేశం నిర్వహించిన విద్యార్థి సంఘాలు
- ఉత్తర్వులు వెనక్కి తీసుకుని, పాత విధానంలోనే సెమినార్ హాలు అనుమతులు ఇస్తామని వర్సిటీ ఇన్‌ఛార్జ్ ఉపకులపతి అప్పారావు హామీ

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘాలు సమావేశాలు నిర్వహించుకోవడానికి సెమినార్ హాల్, ఆడిటోరియం, సెనేట్ హాల్ ఇవ్వకుండా ప్రజాస్వామిక విధానాలను ఉల్లంఘిస్తూ తీసుకొచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని సోమవారం విద్యార్థి సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. ముందుగా అన్నమయ్య భవనం ఎదుట సమావేశం పెట్టాలని నిర్ణయించగా, యూనివర్సిటీ అధికారులు ఆ భవనం డైరెక్టర్‌కు ఫోన్ చేసి విద్యార్థి సంఘాలకు కుర్చీలు ఇవ్వొద్దని ఆదేశించారు. దీంతో నాయకులు నేరుగా పరిపాలన భవనం ముందు కూర్చొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఐసా, పీడీఎస్యూ, ఎన్ఎస్యూఐ, జీవీఎస్, జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. తరువాత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, కార్యదర్శి రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్, ఐసా జిల్లా కార్యదర్శి చిన్నా, ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి జెన్నె మల్లికార్జున, పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి లోకేష్, జీవీఎస్ వ్యవస్థాపకుడు శివశంకర్ నాయక్, జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం రాయలసీమ కన్వీనర్ భార్గవ్‌లు మాట్లాడుతూ70 ఏళ్ల విశ్వవిద్యాలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కూటమి ప్రభుత్వం నియమించిన ఇన్‌ఛార్జ్ ఉపకులపతి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు విద్యార్థి సంఘాలను అప్రజాస్వామిక పద్ధతుల్లో అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్వీయూ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ "ఈ యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉంది. విద్యార్థులు ఇక్కడ వివిధ అంశాలపై సదస్సులు, సెమినార్లు నిర్వహించే హక్కు కలిగి ఉన్నారు. సమావేశం అనంతరం క్యాంపస్ ఎస్పై విద్యార్థి సంఘాల నాయకులను వెంటబెట్టుకొని వీసీ అప్పారావు వద్దకు తీసుకెళ్లారు. నాయకులు ఈ ఉత్తర్వులను రద్దు చేసి పాత విధానంలోనే సెమినార్ హాల్లు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఇన్‌ఛార్జ్ ఉపకులపతి అప్పారావు మాట్లాడుతూ రేపటి నుంచి పాత విధానంలోనే సెమినార్ హాల్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రెడ్డి కుమార్ ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివ బాలాజీ కుమార్ పాల్గొన్నారు.

వెంకటగిరి అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 14వ వార్డు కౌన్సిలర్ ఆది శంకరయ్య సచివాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వెంకటగిరి మున్సిపాలిటి పరిధిలో సుమారుగా 70వేల మంది జనాభా కలరు. ఇక్కడ పార్క్ లేదు. 5వ వార్డు అమ్మవారిపేట చెరువు సర్వే నెం.215లో 36 ఎకరాల 10 సెంట్లు కలదు. ఇంతకుపూర్వం ఈ చెరువు ఆయకట్టు క్రింద సుమారు 80ఎకరాల మాగాణి భూమి సాగులో ఉండేది. అయితే ప్రస్తుతం ఈ 80ఎకరాల మాగాణి భూమి లేఅవుట్‌గా చేసి ప్లాట్లు వేశారు. అమ్మవారిపేట చెరువు మొత్తం నిరుపయోగంగా మారడంవలన,కొందరు ఈ చెరువును ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ చెరువును చదునుచేసి పార్క్ గా మారిస్తే, తిరుపతి శిల్ప రామం లాగా తయారు చేయవచ్చును. ఈ చెరువులోనికి రాణిపేట, ఉపాధ్యయనగర్, ఎన్.టి.ఆర్.కాలనీలో వర్షపు నీరు మరియు డ్రైనేజీ వాటర్ వచ్చి చేరుతున్నాయి. ఇందులో పూర్వం కట్టిన కలుజుకాలువల ద్వారా అయ్యప్పగుడి దక్షిణం వైపు గల కైవల్య నదిలోకి నీరు చేరుతుంది. రాణిపేట దగ్గర గల అమ్మవారిపేట చెరువు మొదటి నుండి పొలకేర్తం వెనుకవైపుకు నూతనంగా రోడ్డు నిర్మించి పొలకేర్తం వెనుకవైపుకు గల తారు రోడ్డుకు కలపడం వలన ఆ ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుంది. తద్వారా మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుంది. ఈ అభివృద్ధి పనులపై వెంకటగిరి శాసనసభ్యులు రామకృష్ణ ప్రత్యేక సద్ద తీసుకొని పూర్తిచేస్తే వెంకటగిరి ఎంత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

తిరుమలలో నేడు టీటీడీ పాలకమండలి సమావేశం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్ష తన సమావేశం. నేడు మధ్యాహ్నం 12 గంటలకు అన్నమయ్య భవనంలో సమావేశం కానున్నారు.పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానం ఆమోదింప చేయనున్నారు. ముఖ్యంగా రానున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చ. సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లపై. అలాగే సెప్టెంబర్ 24న శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు.సెప్టెంబర్ 28న కీలక ఘట్టమైన శ్రీవారి గరుడవాహన సేవ. రానున్న భక్తుల సంఖ్యను బట్టి ప్రతిష్టంగా ఏర్పాటు చేయాలని. శ్రీవారి భక్తుల కోసం చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై చర్చ. మరిన్నికీలక అంశాలపై చర్చించి తీర్మానం చేయనున్న టీటీడీ పాలకమండలి.

టీటీడీకి ఎలక్ట్రిక్ వాహనం విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : బెంగుళూరుకు చెందిన టివోల్ట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.15,94,962 విలువైన మొంట్రా ఎలక్ట్రిక్ ఏవియేటర్ (ఈ - ఎస్ సి వి)వాహనాన్ని సోమవారం టీటీడీకి విరాళంగా అందించింది.ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ముందు వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాలను శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : మంగళగిరికి చెందిన మన్యం శ్రీనివాసరావు అనే భక్తుడు సోమవారం తన కుమార్తె మన్యం హారిక పేరు మీదుగా టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,00,116, మరో కుమార్తె మన్యం హరిత పేరు మీదుగా ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10,00,116 విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జానకిదేవి పాల్గొన్నారు.

అపోలో యూనివర్శిటీలో ఘనంగా ముగిసిన ఫిజియో ఫైవెస్టా - 2025

విశాలాంధ్ర - చిత్తూరు: ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ది అపోలో యూనివర్శిటీ, అలైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఫిజియో ఫైవెస్టా - 2025 వారోత్సవాలు సోమవారం విజయవంతంగా ముగిశాయి. సెప్టెంబర్ 8న ప్రారంభమైన ఈ వేడుకల్లో వారం రోజుల పాటు పలు సామాజిక, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలతో కలసి నిర్వహించారు.వృద్ధుల ఆరోగ్యానికి తోడ్పడే క్రమంలో చిత్తూరు తపోవనంలో ఉచిత ఫిజియోథెరపీ సేవలు అందించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చిత్తూరు కలెక్టర్ బంగ్లా నుండి పి.సి.ఆర్. సర్కిల్ వరకు ఫిజియో ర్యాలీ నిర్వహించారు. అలాగే ఫిజికల్ ఫిట్‌నెస్ శిక్షణలు, క్రీడా పోటీలు, క్విజ్ పోటీలు, జుంబా డ్యాన్స్ వంటి వైవిధ్యభరి తమైన కార్యక్రమాలు నిర్వహిం చారు. సోమవారం డా. ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో జరిగిన ముగింపు సమావేశంలో వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ "ఫిజియోథెరపీ ఆరోగ్య సంరక్షణలో కీలక విభాగం. దీని ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వారం రోజుల పాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు అభినందనీయం. ఈ ఏడాది థీమ్ 'హెల్తీ ఏజింగ్' (ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం). దీనిపై సమాజంలో అవగాహన పెంపొందిం చడంలో విద్యార్థులు, అధ్యాపకుల కృషి విశేషమైనది. ఈ స్ఫూర్తిని సంవత్సరం పొడవునా కొనసాగించాలని కోరుతున్నాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సేతురామన్ సుబ్బయ్య, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ భాస్కర్ రెడ్డి, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, అలైడ్ హెల్త్ సైన్సెస్ హెడ్ డాక్టర్ సుచరిత, ఫ్యాకల్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.ఎల్. రమ్యకృష్ణ పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా ఫిజియో ఫైవెస్టా - 2025ను విజయవంతం చేశారు.

మోక్షగుండం సేవలు ఆదర్శనీయం

ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

విశాలాంధ్ర - తిరుపతి : సమాజాభివృద్ధికి మోక్షగుండం విశ్వేశ్వరాయ సేవలు ఆదర్శనీయమని ఏపిఎస్పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఏపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ ఇంజనీరుగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ అనేక నిర్మాణాత్మక పనులను చేపట్టి ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచారన్నారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ ఆయన నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సమాజాభివృద్ధిలో మరపురాని పాత్రను పోషించారన్నారు. పనినే దైవంగా భావిస్తూ, రోజుకు 18 గంటలపాటు పనిచేసిన ఆయనను అప్పట్లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో గౌరవించడం గొప్ప విషయమన్నారు. నేటి ఇంజనీర్లు మోక్షగుండం అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ప్రాజెక్ట్స్ పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్డి) ఎన్. శోభా వాలెంటీనా, జనరల్ మేనేజర్లు రామచంద్రరావు, కృష్ణా రెడ్డి, రమేష్, ప్రసాద్, సురేంద్ర రావు, మురళీ కుమార్, వెంకటరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరాయ విగ్రహావిష్కరణ భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఏపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం అసోసియేషన్ అతిథి గృహ ప్రాంగణంలో మోక్షగుండం విగ్రహాన్ని ఏపిఎస్పిడి సిఎల్ సీఎండి కె.సంతోషరావు, పూర్వపు సిఎండిలు కలాల రంగనాథం, పంగూరు గోపాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మోక్షగుండం సమాజానికి అందించిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆదనపు ప్రధాన కార్యదర్శి డి. నాగరాజు, డిస్కమ్ కార్యదర్శి పుల్లా బాలాజీ, ఉపాధ్యక్షులు ఉయ్యాల రమేష్, బ్రాంచ్ సెక్రటరీ కె. జయప్రకాష్, సభ్యులు మునిప్రసాద్, భాస్కర్ నాయుడు, స్వాతి, రవికుమార్, వెంకటలక్ష్మి, గుణశేఖర్, మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

టీటీడ విజిలెన్స్, పోలీసు అధికారులతో అదనపు ఈవో సమన్వయ సమావేశం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి టీటీడీ విజిలెన్స్, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భక్తుల భద్రత, రవాణా, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్మెంట్ అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలియజేశారు.భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా రోజుకు 435 బస్సులు నడుస్తున్నాయని, దీని ద్వారా రోజుకు సుమారు 1.60 లక్షల మంది భక్తులకు పికప్, డ్రాప్ సౌకర్యం కల్పించవచ్చని చెప్పారు. తిరుపతిలోని 23 పార్కింగ్ ప్రదేశాలను వాహనాల పార్కింగ్ కోసం సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.మాడ వీధుల్లోని గ్యాలరీల్లో 1.85 లక్షల నుండి 2 లక్షల వరకు భక్తులు కూర్చునే సదుపాయం ఉందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహన సేవలను తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.4200 మంది పోలీసులు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా క్రౌడ్ మూవ్‌మెంట్, రద్దీ పాయింట్లను రియల్ టైమ్ మానిటరింగ్ చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ముఖ్యమంత్రి, రాజ్యాంగ పరమైన అధినేతలు, వీఐపీల రాకపోకలకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుదారి పట్టించే ప్రచారాన్ని వెంటనే కౌంటర్ చేసేందుకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.వీలైనంత వరకు సురక్షితమైన పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అదనపు ఈవో భక్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మర్షి గురూజీ సిద్దేశ్వర తీర్థ ఆశ్రమాన్ని సందర్శించిన మారిషస్ ప్రధాని దంపతులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రాంగులం మరియు వీణా రాంగులం దంపతులు రామచంద్రాపురం మండలం, సి రామాపురం లోని బ్రహ్మర్షి గురూజీ సిద్దేశ్వర తీర్థ ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి బ్రహ్మర్షి గురువానంద గురూజీ, రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తదితర అధికారులు మారిషస్ ప్రధానమంత్రిని ఘనంగా స్వాగతించారు.పీఠాధిపతి బ్రహ్మర్షి గురువానంద గురూజీ ప్రధాన మంత్రి దంపతులను శాలువాలు కప్పి, ప్రత్యేక జ్ఞాపికలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.., ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ సాదాసీదాగా, వినయపూర్వకంగా జీవించటం డా. నవీన్‌చంద్ర రాంగుం యొక్క ప్రత్యేకత అని ప్రశంసించారు. ముఖ్యంగా ఆయన తండ్రి శివశంకర్ రాంగుళ%శీ% మారిషస్ అభివృద్ధికి చేసిన కృషి వల్ల మారిషస్ పితామహుడుగా పేరుగాంచినట్టు గురూజీ తెలిపారు. బ్రహ్మర్షి గురువానంద గురూజీ, మారిషస్ దేశంలో విద్య, వైద్య రంగ అభివృద్ధికి ఆశ్రమం ద్వారా వెయ్యి మిలియన్ల డాలర్లు విరాళంగా పంపిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ నవీన్‌చంద్ర రాంగుళం ను లక్ష్మీనారాయణులుగా ప్రశంసించారు. గురూజీ ఆశీస్సులతో డాక్టర్ నవీన్‌చంద్ర రాంగుం నాలుగు సార్లు మారిషస్ ప్రధానమంత్రిగా ఎన్నికైనట్లు, తన ప్రజాసేవకు గుర్తింపు లభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.మారిషస్ ప్రధాని డాక్టర్ నవీన్‌చంద్ర రాంగుళం మాట్లాడుతూ.., హిందువుగా బ్రహ్మర్షి ఆశ్రమాన్ని సందర్శించడం తనకు పూర్వజన్మ సుకృతమని భావిస్తున్నట్లు చెప్పారు. గురూజీ ఆశీర్వచనాలకోసం ఆశ్రమానికి వచ్చానని, మారిషస్ ప్రజల సేవ కోసం మరింత కృషి చేస్తానని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమానికి అనంతరం ప్రధాన మంత్రి దంపతులు తిరుమల శ్రీ వారి దర్శనానికి బయలుదేరారు. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఆర్ సి పురం తహసీల్దార్ మధుసూదన్ రావు సహా పలువురు అధికారులు మారిషస్ ప్రధాని దంపతులకు వీడ్కోలు పలికారు.